1100 సేవలను వినియోగించుకోండి

జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ అక్టోబర్ 12 ప్రభాతవార్త :
మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.మీకోసం.ఏపి.జిఒవి.ఐన్(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

బోయకొండకు పోటెత్తిన భక్తజనం

-టిక్కెట్ల ద్వారా రూ. 14లక్షల ఆదాయం

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 12 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణాల నుంచి అధిక సంఖ్యలో యాత్రీకులు తరలివచ్చారు. ఒక్కరోజులోనే వివిధ టిక్కెట్ల ద్వారా రూ. 14లక్షలు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. కొండ దినాన్ని పురష్కరించుకొని ఆలయ అర్చక, వేదపండితులు అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబర్ పర్యవేక్షణలో అధికార, అర్చక, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

తిరుపతి జిల్లా "దేశం" అధ్యక్షపదవిపై

వీడని ఉత్కంఠత!

ప్రభాతవార్త-తిరుపతి:
కూటమిప్రభుత్వంలో కీలకమైన తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి సొంతజిల్లా తిరుపతి జిల్లా అధ్యక్షపదవికి పలువురు తెలుగుతమ్ముళ్ళు పోటీ పడుతున్నారు. ఈ పదవిని అన్ని విధాలా సత్తా ఉన్నోడికే కట్టబెట్టాలనేది సిఎం చంద్రబాబు, యువమంత్రి నారాలోకేశ్ మదిలో ఉన్న విషయం. ప్రస్తుతం తిరుపతికి చెందిన యాదవఅభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నరసింహయాదవ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. పార్టీ నిబంధనల మేరకు ఒక నాయకుడికి ఒక పదవి అనేది చర్చనీయాంశం. ఇప్పుడు పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా తిరుపతి జిల్లా దేశం అధ్యక్షపదవికి గట్టి పోటీ నెలకొంది. రెండునెలల క్రిందటే తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాల నేతలతో తిరుపతి జిల్లా అధ్యక్ష పదవి ఎంపిక విషయంపై మంత్రి సవిత, ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సత్యవేడు ,సూళ్ళూరుపేట నియోజవర్గ టిడిపి శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తగిన నిర్ణయంతీసుకుని ప్రకటించే పరిస్థితి లేకపోయింది.దీంతో తుదినిర్ణయాన్ని అధిష్టానంకు అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండు నెలల నుండి తిరుపతి జిల్లా అధ్యక్షపదవి నాన్చుతూనే ఉన్నారు.

తిరుపతి జిల్లాకు సంబంధించి పార్టీలో క్రియాశీలకంగా,కీలకమైన యువ నాయకుడు, రాష్ట్రమీడియా కన్వీనర్ బి.శ్రీధర్‌వర్మ పేరు పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. సిఎం చంద్రబాబునాయుడుతోబాటు యువమంత్రి ఈయన పనితీరుపై కొంత సానుకూలంగా ఉన్నారనేది సమాచారం. వీరితోబాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరాసుధాకర్‌రెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, శ్రీకాళహస్తి

తెలుగుతమ్ముళ్ళలో సత్తా ఎవరిదో!?

మాజీ ఎమ్మెల్యే ఎస్వీవి నాయుడు పేర్లు కూడా తెరపైకి వచ్చినా , ఇంకా కొందరి పేర్లు పరిశీలనలో ఉన్నా వారంతా ఉత్తుత్తి ప్రగల్భాలు, ఆర్భాటాలు తప్ప సమర్థవంతమైన నాయకత్వం లేదనేది పార్టీ అధిష్టానం వద్ద ఉన్న సమాచారం. అయితే ప్రతిపాదించిన నాయకుల్లో అర్థబలం ఉన్నా అంగబలం, పార్టీకి ధమ్మున్న నాయకత్వం లేదనే కార్యకర్తల్లో బలమైన బహిరంగ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. శ్రీధర్‌వర్మ కుటంబం తొలినుండి టిడిపితోనే ఉంది.

ఎన్టీరామారావు పార్టీ స్థాపించినప్పటినుండి తిరుమలలో కీలకంగా వ్యవహరించిన ఎన్టీఆర్‌రాజు కుటుంబనేపథ్యంలో శ్రీధర్‌వర్మకు తిరుపతి జిల్లా అధ్యక్షపదవి ఇవ్వాలని పార్టీలో కీలక నేతలు కమిటీకి ప్రతిపాదించారు. అందరనీ కలుపుకుని వెళ్ళే, పార్టీకి చేదోడువాదోడుగా ఉండే నాయకుడికి తిరుపతి జిల్లా పార్టీ పగ్గాలు అప్పగిస్తారనేది స్పష్టమవుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా,తిరిగి ప్రజల మద్దతుతో అధికారం చేపట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో అధినేత,సిఎం చంద్రబాబునాయుడు, యువనేత,రాష్ట్రమంత్రి నారా లోకేశ్ కూడా వ్యూహాత్మకంగా పనిచేస్తున్నారు. సొంతజిల్లా నుండే ఇది అమలుచేసే దిశగా మొహమాటాలకు ఆస్కారం లేకుండా వ్యవహరిస్తారనేది పార్టీ నేతల్లో చర్చనీయాంశం.

గుప్త నిధులకై వేట..

పోలీసుల మెరుపుదాడి

వీరప్పల్లి కొండ ప్రాంతంలో సంఘటన:8మంది అరెస్టు

.గుప్త నిధుల కోసంపూజలు చేసిన దృశ్యం

గుప్త నిధులకోసం తవ్వకాల్లో నిందితులు

పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం కెళవాతి పంచాయతీ వీరప్పల్లె గ్రామ పరిసరాల్లో గుప్తనిధుల కోసం తవ్వకాల జరిపిన కేసులో 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో 5 మంది పరారీలో వున్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పలమనేరు పోలీస్ స్టేషన్‌లో అర్బన్, రూరల్ సిఐలు మురళీమోహన్, పరశురాముడు విలేకర్లతో మాట్లాడుతూ కెళవాతి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఎర్రబెల్లి శ్రీనివాసులు, తన తమ్ముడు శరవణతో కలిసిగుప్త నిధుల తవ్వకాలకు పథకం వేశాడు. చిత్తూరుకు చెందిన మాజీ ఎఆర్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ వినోద్‌కుమార్ మరికొందరితో కలిసి జెసిబి ఇతర సామాగ్రితో ఈ నెల 11న రాత్రి వెళ్ళి తవ్వకాలు చేపట్టారు. విషయం తెలుకున్న పెద్దపంజాణి పిఎస్ఐ మారెప్ప ఇచ్చిన సమాచారం మేరకు పలమనేరు అర్బన్, రూరల్ సిఐలు మురళీమోహన్, పరశురాముడు ఎస్ఐ లోకేష్ సిబ్బందితో దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు.

ఇందులో పెద్దపంజాణికి చెందిన వై శ్రీనివాసులు (50), చెన్నైకి చెందిన శరవణ (43), పుంగనూరు మండలం బండ్లపల్లెకు చెందిన బి. శ్రీనివాసులు (47), బి. ప్రకాష్ (47), సి.శ్రీనివాసరెడ్డి (34), కాణిపాకం రమేష్ (30), కలికిరి మండలం బండకిందపల్లెకు చెందిన జె. సునీల్ (33), ఎ.కొత్తకోటకు చెందిన శ్రీనివాసులు ఉన్నారు. వీరితో పాటు తవ్వకాలకు వచ్చిన చౌడేపల్లెకు చెందిన వినోద్‌కుమార్, చిత్తూరు కట్టమంచికి చెందిన వెంకటేష్, జెసిబి యజమాని సంతోష్‌రెడ్డి ఇతని సహచరులు మరో ఇద్దరితో పాటు చిత్తూరుకు చెంది ఇద్దరు స్వామీజీలు తప్పించుకున్నారు. తవ్వకాలకు ఉపయోగించిన జెసిబిని ఇతర సామాగ్రిని సీజ్ చేశారు. గుప్త నిధులు ఎక్కడ లభించినా ఉన్నట్లు తవ్వకాలు జరిపినా నేరమేనని సిఐలు తెలిపారు. గుప్త నిధులు లభిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ నిధులు ప్రభుత్వానికి చెందినవిగా గుర్తుంచుకోవాలన్నారు.

తిరుమలలో లోకల్‌పుష్ప

అటవీశాఖ అదుపులో చందనంస్మగ్లర్

తిరుమల,అక్టోబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:
శేషాచలంకొండల్లో టిటిడి స్వయంగా స్వామివారి కైంకర్యాలకోసం పండిస్తున్న చందనంవృక్షాలను నరుకుతున్న ఓ లోకల్ పుష్పను టిటిడి అటవీశాఖ గుర్తించి పట్టుకుంది. అతను ఏకంగా పాపవినాశనం మార్గంలోని అడవిలో జపాలికి సమీపంలో చందనం వనంలో రెండు చెట్లను నరికేశాడు. వాటిని దుంగలు చేస్తుండగా బీట్‌లో ఉన్న సిబ్బంది గమనించి పై అధికారులకు సమాచారం అందించాడు. అయితే అతనిని అదుపులోకి తీసుకున్న అటవీశాఖ సిబ్బంది అధూనాతన రంపం,గొడ్డలి,కత్తిని స్వాధీనం

చేసుకున్నారు. నరికివేసిన చెట్టు చందనపు చెట్టు,దుంగలను స్వాధీనం చేసుకున్నారు. చంద్రగిరి కొట్టాలవాసి రాజశేఖర్‌గా తెలుస్తోందని, పూర్తి వివరాలు రాబడుతున్నట్లు అటవీశాఖ వర్గాలు తెలిపాయి.

గజరాజుల వీరవిహారం

ఆందోళనలో అటవీ సమీప గ్రామాలు

సోమల, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని అటవీ సమీప గ్రామాలైన ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నమ్మగారిపల్లి, పేరూరు, 81 చిన్న ఉప్పరపల్లి తదితర పంచాయతీల ప్రజలు ఏనుగుల దాడికి బెంబేలెత్తు తున్నారు. గత మూడు రోజులుగా కల్లూరు పరిసర ప్రాంతాల నుంచి తిరిగి వచ్చిన ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. రెండు నెలల క్రితం ఆవులపల్లి పంచాయతీల్లో ఏనుగుల దాడిలో ఒక వ్యక్తి దుర్మరణం చెందడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. పెద్ద ఏనుగులు మూడు పిల్లలు మూడు ఏనుగులు కలిసి చీకటి పడగానే పొలాల పై పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. దీంతో రాత్రి 7 పైన సోమల నుంచి పెద్ద ఉప్పరపల్లి మార్గంలో ద్విచక్ర వాహనాల్లో వెళ్లాలంటే ప్రయాణికులు భయాందోళన గురవుతున్నారు. ఏనుగుల దాడికి భయపడి రెండు సంవత్సరాలుగా చెరుకు సాగు చేయడం రైతులు పూర్తిగా నిలిపివేశారు. కొబ్బరి పనస చెట్లకు ప్రసిద్ధిగాంచిన ఈ గ్రామాల్లో వాటి ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది. అటవీ అధికారులు కుంకీ ఏనుగులను రప్పించి వాటిని పారద్రోలి రైతులకు రక్షణ కల్పించాల్సి ఉంది.

చిత్తూరులో 'ట్రేడింగ్' మోసం

- మాయ మాటలు చెప్పి ఓ వ్యక్తి నుండి రూ.27 లక్షలు లాక్కొన్న నిందితులు

చిత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త:
చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని ఓ వ్యక్తిని నమ్మించి అతని నుండి 27 లక్షల రూపాయలు దోచుకున్నాడు. తాను ఆలస్యంగా మోసపోయానని గుర్తించిన ఆ వ్యక్తి ఆదివారం చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు టుటౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంఠయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చిత్తూరు గిరింపేట అంబేద్కర్ నగర్‌కు చెందిన ఎస్.షేక్‌ఆలీ(47)కు జూన్ 13వ తేదీ ఒక అపరిత వ్యక్తి నుండి ఫోన్ వచ్చింది. ఈ ఫోన్‌లో ఎస్.షేక్‌ఆలీని తనకు తానుగా అర్జున్‌రెడ్డి అని పరిచయం చేసుకుని తాను పింట్రెక్స్ ట్రేడింగ్ ప్రైవేటు లిమిటెడ్‌లో ఉద్యోగినని, తమ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించాడు. ప్రారంభంలో 21,499 రూపాయలు పెట్టుబడి పెడితే చాలని ఆపై లాభాలు వస్తాయని నమ్మించాడు. ఇది నమ్మిన ఎస్.షేక్‌ఆలీ తన స్నేహితుడు మధుకుమార్ ఫోన్ పే ఖాతా నుండి మొత్తంను బదిలీ చేశాడు. దీని ద్వారా ఎస్.షేక్‌ఆలీ పేరు మీద ఒక యూజర్ ఐడితో ఒక ట్రేడింగ్ ఖాతా సృష్టించబడింది. ఆపై అర్జున్‌రెడ్డి ఎస్.షేక్ ఆలీని నిరంతరం మార్గదర్శకత్వం చేస్తూ అతనిని తప్పుదారి పట్టించాడు. ఆపై ఎస్.షేక్ ఆలీ జూన్ 18న తన ఎస్‌బిఐ ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకు ఖాతాకు ఆర్‌టిజిఎస్ ద్వారా 3.50 లక్షలు, జూన్ 19న రూ.5 లక్షలు, జూన్ 23న రూ.8.50 లక్షలు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయించుకున్నాడు. ఆపై జూన్ 30వ తేదీ అర్జున్‌రెడ్డి మరో నిందితురాలు స్నేహను ఎస్.షేక్ ఆలీకి పరిచయం చేయడంతో ఆమె షేక్ ఆలీ నుండి రూ.5 లక్షలు బదిలీ చేశాడు. ఆపై స్నేహ మార్గదర్శకత్వంలో షేక్‌ఆలీ తన వివిధ బ్యాంకు ఖాతాల నుండి మరికొంత మొత్తంను వారు చెప్పిన ఖాతాలకు బదిలీ చేశాడు. అలాగే జులై 11వ తేదీన షేక్ ఆలీ మరోసారి తన బ్యాంకు ఖాతాల నుండి రూ.2.50 లక్షలు బదిలీ చేయగా షేక్‌ఆలీ తన భార్య ఖాతా నుండి మరో రూ.2.50 లక్షలు బదిలీ చేశాడు. ఈ మేరకు షేక్ ఆలీ ట్రేడింగ్ వ్యాపారంలో 27,21,499 రూపాయలను ఇతర బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసి మోసపోయాడు. తాను మోసపోయానని ఆలస్యంగా గుర్తించిన షేక్‌ఆలీ ఆదివారం ఈ విషయంపై టుటౌన్ ఇన్స్పెక్టర్ నెట్టికంఠయ్యను కలిసి ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై ఇన్స్పెక్టర్ నెట్టికఠయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా కలసికట్టుగా పనిచేద్దాం

-స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తాచాటాలి
-కాంగ్రెస్ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి గణేశ్‌కుమార్‌యాదవ్

తిరుపతి,అక్టోబర్ 12ప్రభాతవార్త:
తమలో అంతర్గత కలహాలు, ఆధిపత్యపోరు ఉన్నా విడనాడి అందరూ కలసికట్టుగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని ఏఐసిసి కార్యదర్శి గణేశ్‌కుమార్‌యాదవ్, పిసిసి వర్కింగ్ అధ్యక్షుడు షేక్‌మస్తాన్‌వల్లీ నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీచేసేలా జిల్లా ,నగర నాయకత్వం బలంగా పనిచేయాలని, ప్రజలకోసం, ప్రజల మధ్య ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, గత వైసిపి పార్టీ ప్రజలను మోసపూరితంగా నిలువునా ముంచేశాయన్నారు. ఇదే సమయంలో ప్రజలు కాంగ్రెస్‌పార్టీ పట్ల ఆదరణ చూరగొనేలా నాయకులు పనిచేయాలన్నారు.ఆదివారం మధ్యాహ్నం తిరుపతిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తిరుపతి జిల్లాకమిటీ, తిరుపతి నగర కమిటీల నాయకులతో ఏఐసిసి కార్యదర్శి గణేశ్‌కుమార్‌యాదవ్, పిసిసి వర్కింగ్ అధ్యక్షుడు షేక్‌మస్తాన్‌వల్లీ సుదీర్ఘంగా సమావేశమయ్యారు. పార్టీలో సీనియర్,జూనియర్ నేతలు, కార్యకర్తల వ్యక్తిగత అభిప్రాయాలను, ఎదరవుతున్న సమస్యలను, ప్రజల ఇబ్బందులును ,కూటమి ప్రభుత్వంపై ప్రజావ్యతిరేకతపై లోతుగా సమీక్షించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు రోడ్లపైకి వస్తున్నారన్నారు.



ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలబడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్రమాజీ మంత్రి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ చింతామోహన్, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, తిరుపతి సిటీ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు, జిల్లా అద్యక్షుడు బాలగురవంబాబు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు వెంకటనరసింహులు, పి.కమలమ్మ,వివిధ నియోజకవర్గాల నాయకులు,డివిజన్ ఇన్‌ఛార్జిలు, నగరపార్టీ నాయకులు పాల్గొన్నారు.

కనీస వసతి సౌకర్యాలు లేక

అగ్నిమాపక సిబ్బందికి ఇబ్బందులే

పాకాల, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పాకాల మండలంలోని అగ్నిమాపక శాఖ సిబ్బందికి అన్ని అసౌకర్యాలే కనీసం ఉండడానికి సరైన బిల్డింగ్ లేదు, టాయిలెట్లు సౌకర్యం లేదు అగ్నిమాపక శాఖ సిబ్బంది బాధ చూస్తుంటే వర్ణనాతీతంగా కనబడుతుంది. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఫైర్ జరిగిన ఎమర్జెన్సీ సర్వీసులు చేసేటువంటి సిబ్బందికి కనీస వసతులు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు. కనీస సౌకర్యాలు లేక సిబ్బందిని అడుగడుగునా వెంటాడుతోంది. ప్రస్తుతం మార్కెట్ యార్డ్ పరిధిలో వారికి కేటాయించిన సిమెంట్ రేకుల షెడ్డు దయనీయంగా ఉండటమే కాకుండా కనీసం బాత్రూం, లేటిల్ సౌకర్యం కూడా లేదు. వర్షం వస్తే రేకుల షెడ్ కురుస్తుంది, అగ్నిమాపక సిబ్బంది ఉండే మార్కెట్ యార్డులో ఎటు పక్క నుండి ఏ విష సర్పం వస్తుందో అర్థం కాని పరిస్థితిలో బిక్కుబిక్కుమంటూ ఉద్యోగ ధర్మాన్ని కాపాడుతున్నారు. రాత్రి పగలు అని తేడా లేకుండా ఏమర్జన్సీ సేవలు చేసే వీరికి కనీస సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ఇక ఫైర్ ఇంజన్ కైతే నీరు నింపుకోవడానికి ప్రత్యేకమైన బోరు సౌకర్యం మార్కెట్ యార్డ్ లో లేదు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏ మూల సమస్య వచ్చినా ముందుగా నిలబడే వీరికి మండల పరిధిలో అందుబాటులో ఎల్లప్పుడూ రెండు బోర్లు రెండు ఓవర్ ట్యాంకులు కేటాయించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. అంతేకాకుండా చంద్రగిరి నియోజకవర్గం అంటే ముందుగా గుర్తొచ్చేది సీఎం సొంత ఊరు నారావారిపల్లికి సీఎం వచ్చినప్పుడు కూడా ఇక్కడి నుంచే అగ్రిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి ఎమర్జెన్సీ సర్వీసులు చేయాలి. సీఎం సొంత ఊరు సొంత నియోజకవర్గంలోనే అగ్నిమాపక సిబ్బందికి ఏలాంటి సౌకర్యాలు లేకపోతే ఏ విధంగా సర్వీస్ చేయాలని ప్రజల ఆలోచన, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అగ్నిమాపక శాఖకు ప్రత్యేకంగా సొంత స్థలం కేటాయించి బిల్డింగ్ సౌకర్యాలు, బోరు సౌకర్యం కల్పించవలసినదిగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వస్తున్నాయి.

అనుమతి లేకుండా లే అవుట్లు: కొరడా ఝుళిపించిన అధికారులు

తొట్టంబేడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త
గత కొన్ని సంవత్సరాలుగా తొట్టంబేడు మండలంలో సాగుతున్న ఆక్రమాలకు తెరపడిందని చెప్పవచ్చు. అధికారులు మేల్కొన్నట్లు అక్రమ లేఅవుట్‌పై దృష్టి సారించారు. గతంలో ఇక్కడ పని చేసిన కొందరు రెవెన్యూ అధికారులు అప్పటి పాలకుల ఆదేశాలతో ఇబ్బడి ముబ్బడిగా అనుమతులిచ్చారు. రాజీవ్‌నగర్, జగనన్న కాలనీల్లోనూ, పలు ప్రభుత్వ స్థలాలను అప్పన్నంగా అప్పగించారు. గత ప్రభుత్వ హాయంలో వేసిన వెంచర్ దూరులకు అధికారులు నోటీసులు జారి చేసారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వెంచర్లలో డిఎల్‌డిఓ కార్యాల యానికి పక్కనే అక్రమ వెంచర్ వెలసింది. ముఖ్యంగా శివనాథపాళెం, రామచంద్రాపురం, కన్నలి, సింగమాల, బసవ య్యపాళెం, తొట్టంబేడు పంచాయతీల్లో ప్రభుత్వ భూములు,గ్రామకంఠాలుగా మార్పు చేసారు. ప్రీహోల్డ్ భూములను కూడా వెంచర్లుగా వేసారు. వ్యవసాయ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేయకుండానే అక్రమ లేఅవుట్లు వేసి జేబులు నింపుకున్నారు.ఈ మండలంలో ఇన్‌చార్జి తహశీల్దార్‌గా పని చేసినో అధాకారి

అక్రమ లేఅవుట్

అడ్డు ఆపు లేకుండా ప్రభుత్వ భూములను ధారాదత్తం చేసారు. అధికార పార్టీ నాయకుని ఫోన్ రావటంతోనే జీ హుజూర్‌అ ంటూ సంతకాలు పెట్టినట్లు ఆరోపణలున్నాయి.ఈ నేపథ్యంలో తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో గ్రామలెక్కల సర్వే నెంబర్ 269/4 నందు బీడీ కాలని వద్ద 1ప5ఎకరాల విస్తీర్ణంలో ఓ పేరుతో గార్డెన్స్ అంటూ సృష్టించారు.ఈ వెంచర్ మీద ఆరోపణలు విమర్శలు వచ్చాయి.

దాంతోపంచాయతీకార్యదర్శి, ఇన్‌చార్జి ఓపిఆర్‌డిలు పరిశీలించి నోటీసులు జారి చేసారు. అక్రమ వెంచర్లు వేసే ఆక్రమార్కులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ రంగులు వేయటం పరిపాటి అయ్యింది. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వ హాయంలో వేసిన వెంచర్లకు ఆ పార్టీ రంగులు వేసింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి గేట్‌కు పసుపు రంగు వేయటం గమనించదగ్గ విషయం.ఇక్కడ అఅధికారి పాలనలో అక్రమాలపై సమగ్ర విచారణ జరిపితే పెద్ద కుంభకోణమే బయటపడుతుంది.

రాజనం చెరువులో దేశం నేతలచే జలహారతి

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు చొరవతో మండలం లోని రాజనం చెరువు, పరిసర ప్రాంతాల్లోని చెరువులు హం ద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలతో నిండి మరువ పారడంతో ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, స్థానిక నేతలు రాజ నంచెరువు వద్ద జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతకు జంతుబలి ఇచ్చారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ అపర భగీరథుడు సిఎం చంద్రబాబునాయుడు కుప్పం ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయాలనే ఆశయంతో 700కి.మీ.ల దూరంలో ఉన్నకృష్ణాజలాలను కుప్పానికి తేవడం ఓ చరిత్ర అన్నారు. ఇది కుప్పం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమన్నారు. ఎన్నో ఏళ్లుగా చెరువులు నిండాలని ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సాంబశివం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, నేతలు శ్రీనివాసులు, మహేంద్ర, విభూషణ్, ఇఆర్‌బి బాలాజీ పాల్గొన్నారు.

ఐకమత్యంతో ఆర్ఎస్ఎస్‌ను బలపరచాలి

కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

హిందూ బంధువులు అందరూఐకమత్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్‌ను బలపరచాలని ఆర్ఎస్ఎస్ పరివార్ పార్థసారథి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో ఆదివారం ఆర్ఎస్ఎస్ విజయదశమి శతాబ్ది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కవాతు నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను కలిసికట్టుగా ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ లక్ష్యమే ప్రజారాజ్యం

పుంగనూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా సమాజంలో సాటి మనుషుల ఆరోగ్యమే ప్రధానంగా లైన్స్ క్లబ్ ముందుకు వెళుతుందని క్లబ్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ డాక్టర్ శివ అన్నారు. ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బిఎంయస్ క్లబ్ లో ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాలనుంచి 30 మంది హాజరు కాగా అందులో 20 మందిని ఉచిత శాస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. మరింత మందికి కంటి అద్దాలు అందజేసే కంటి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు లైన్స్ క్లబ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

మోడీ పిలుపు ధైర్యంతో నిలబడుదాం

పుంగనూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త

భారతీయుల గుండె ధైర్యంతో నిలవాలని, అభివృద్ధి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు సార్థ కం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు జగదీష్ రాజు సూచించారు. ఆదివారం రాంపల్లి లో టీవీఎస్ షో రూం అధినేత వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుంగనూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మల్లికా రాణి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమఠం బాబు హాజరయ్యారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో స్వదేశీ వస్తువులనే వినియోగించాలని, మన దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి దిశలో నడిపించాలని ఆత్మ నిర్భర్ భారత్ ను ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచారు. కార్యక్రమంలో అధినేత వెంకట ప్రసాద్, మణి మొదలియార్, అరవ పల్లి వెంకటరెడ్డి,ఫరూక్, భాస్కర,శివ , రమేష్,మంజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైరోడ్డు విస్తరణలో కూటమి పార్టీ నాయకుల రాజకీయం

- ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు చేసిన జనసేన నాయకుడు

చిత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

చిత్తూరు నగరంను సుందరంగా తీర్చిదిద్దడానికి జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో రాజకీయాలు ప్రవేశించాయి. జిల్లా కేంద్రం చిత్తూరుకు తిరుపతి వైపు నుండి వచ్చే ప్రధాన రహదారి హైరోడ్డును మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు అనుగుణంగా విస్తరించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు కంకణం కట్టుకుని పని చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్తూరు హైరోడ్డు విస్తరణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. హైరోడ్డు విస్తరణలో భూమి కొల్పోయిన వ్యాపారస్తులు, ఇంటి యాజమానులకు టిడిఆర్ బాండ్ల ద్వారా నష్టపరిహారం చెల్లింపులు చేస్తామని ఎమ్మెల్యే ఒప్పించి ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మొదట ప్రభుత్వ కార్యాలయాలు ప్రక్కన వున్న భూములను రోడ్డు విస్తరణలో కలుపుకుని ఆపై ప్రైవేటు వ్యక్తుల భూముల జోలికి వెళ్ళాలని మున్సిపల్ అధికారులు నిర్ణయించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నారు. చిత్తూరు హైరోడ్డులో ఈ ప్రకారం పక్క్ భూములు వున్న చోట హైరోడ్డు విస్తరణకు అంగీకరించడంతో ఆ ప్రాంతంలో రోడ్డు విస్తరణ చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకున్నారు. అలాగే జిల్లా కోర్టు ఎదుట రోడ్డు విస్తరణకు అవసరమై భూమిని తీసుకోవడానికి సైతం మున్సిపాల్టీ సిద్ధమైంది. అలాగే కట్టమంచి పరిసరాల్లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు సైతం రోడ్డు విస్తరణకు అంగీకరించి వారి భూములను మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించారు. ప్రస్తుతం నగరం నడిబొడ్డున వున్న పాత బస్టాండ్ నుండి వేలూరు రోడ్డులో మున్సిపల్ పార్కు వరకు రోడ్డు విస్తరణకు మున్సిపల్ అధికారులు స్థలాలను సేకరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో శనివారం హైరోడ్డు దుకాణ యాజమానుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇది వరకు జనసేన పార్టీ తరపున చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన దయారాం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. రోడ్డు విస్తరణలో తమ భూములు మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించాలంటే తమకు నష్టపరిహారం చెల్లించి ఆపై పనులు ప్రారంభించాలని, టిడిఆర్ బాండ్లు ఇస్తే రోడ్డు విస్తరణ పనులు చేపట్టకుండా తాము అడ్డుకుంటామని ఆవేశంగా పేర్కొన్నారు. మరోవైపు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడును పత్రికల్లో రాయలేని మాటలతో దూషించారు. దీంతో ఇప్పటి వరకు సాఫీగా సాగుతున్న హైరోడ్డు విస్తరణ పనులకు ఆటంకం కలిగే అవకాశాలు కన్పిస్తోంది. హైరోడ్డు విస్తరణలో భూములు కొల్పోయిన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లించాలంటే మున్సిపల్ కార్పొరేషన్ వద్ద అవసరమైన నిధులు లేవు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు వెచ్చించే అవకావం లేదు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ టిడిఆర్ బాండ్ల ప్రతిపాదన తీసుకువచ్చి హైరోడ్డు విస్తరణలో భూములు కొల్పోతున్న వారిని బుజ్జగించి టిడిఆర్ బాండ్లు ఇచ్చి వారి నుండి అవసరమైన మేరకు భూమిని రోడ్డు విస్తరణకు మున్సిపాల్టీ తీసుకుంటోంది. చిత్తూరు పాత బస్టాండ్ నుండి మిట్టూరు మున్సిపల్ పార్కు వరకు వున్న భూమి చాలా ఖరీదైనది కావడంతో ఇక్కడ భూమి వున్న యాజమానులు మున్సిపాల్టీకి టిడిఆర్ బాండ్లు తీసుకుని భూమిని అప్పగించడానికి సిద్ధంగా లేరు. దీంతో ఎలాగైనా ఈ ప్రాంతంలోని భూ యాజమానులు రోడ్డు విస్తరణలో తమ భూములను ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారం చెల్లిస్తే మున్సిపల్ కార్పొరేషన్‌కు భూములు ఇవ్వడానికి అంగీకరిస్తామని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో హైరోడ్డు విస్తరణ పనులు ఇకపై ఎలా జరుగుతాయో చూడాల్సి వుంది.

టికప్పులో తుఫాను

చిత్తూరులోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం జరిగిన హైరోడ్డు దుకాణ యాజమానుల సంఘ సమావేశంలో జనసేన నాయకుడు దయారాం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడుపై చేసిన ఆరోపణలు టీకప్పులో తుఫాను తరహాలో చల్లబడ్డాయి. తాను శనివారం పొరబాటున ఎమ్మెల్యేపై మాట్లాడానని, దీనిపై ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఐక్యంగా వుండి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తోందన్నారు.

రామకుప్పంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం

రామకుప్పం, అక్టోబర్12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆదివారం ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ 30ఏళ్లు పైబ డిన వారికి ఈ పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి వారి వివరాలు డిజిటలైజ్ చేయడంతో పాటు అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా 65మంది రక్త పరీక్షలు చేసుకున్నారు. కార్యక్రమంలో నేతలు సీతాపతి, అల్లిశీను, గోకుల్ కుమార్,బద్రి,రవిమురళి, అప్పాల, చాన్‌బాషా,నిసార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కల్లూరు పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి

కల్లూరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం కల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పించి చిత్తూరు జిల్లాకు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖలో మంచి పేరు సంపాదించి. ఎక్కడ విధులు నిర్వహించిన అక్కడ సమర్థవంతంగా వ్యవహరించి పంచాయతీల పరిధిలో మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేసారు. డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన నాగరాజుకు ఎంపీడీవో రాజశేఖర్ బాబు, పరిపాలనాధికారి మునిరాజా, డిప్యూటీ ఎంపీడీవో హరి, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, జూనియర్ అసిస్టెంట్ జ్యోష్న, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా మండల ప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలు

యర్రావారిపాలెం, అక్టోబర్ 12, ప్రభాతవార్త

యర్రావారిపాలెం మండలంలో ఆదివారం యర్రావా రిపాలెం మండల టిడిపి ప్రధానకార్యదర్శి ఉమామహే శ్వర నాయుడు జన్మదిన వేడుకలు కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు బోడెవాండ్లపల్లి శివాలయం దగ్గర పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టి కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలాఆనందం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే పులివర్తి నానిగారి సహకారంతో ప్రజాసేవచేయడం తమకర్తవ్యం మహేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథ, చిన్నప్ప రెడ్డి, బాలు, మండల నాయకులు పాల్గొన్నారు.

దీపావళికైనా డిఎ బకాయిలు మంజూరు చేయాలి : గురురాజారావు

పలమనేరు టౌన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:

దీపావళికైనా ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్‌ల డిఎ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు వి.గురురాజారావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్‌జిఓ భవనం ఆవరణలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ డిఎ బకాయిల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం చర్య లు తీసుకోవాలన్నారు. 2018 నుండి చెల్లిం చాల్సిన డిఎ, డిఆర్ఎ, పిఆర్‌సి బకాయిలు సుమారు రూ.30 వేల కోట్లు పెండింగులో వున్నాయని తెలిపారు. ఉద్యోగుల రిటైర్‌మెంట్ తర్వాత కూడా గ్రాట్యుటీ, లోన్ ఎన్‌క్యాష్‌మెంట్ చెల్లించక పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ప్రత్యేకించి పెన్షనర్లు 2018 నుండి ఇప్పటి వరకు వేలాదిమంది చనిపోయారని, వారి కుటుంబ సభ్యులకు కూడా బకాయిలు చెల్లించక పోవడం దారుణ మన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తోందని 4 విడతలు డిఎ బకాయిల్లో కనీసం రెండు విడతలైనా దీపావళి పండుగ కానుకగా చెల్లించాలని కోరారు. నాయకులు గౌస్, ఆర్యుగం, క్రిష్ణ మూర్తి, వీరభద్రగౌడు, మోహన్, గురుస్వామినాయుడు, నాగభూషణం, సాంబయ్య, సోమశేఖర్, బాల సుబ్రమణ్యం,పురుషోత్తం,రామానాయుడు, రెడ్డెమ్మ, బద్రమ్మ, నిజాంసాహెబ్, వినాయకం పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఆఫిషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

చిత్తూరుహెల్త్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

చిత్తూరు ఆర్యవైశ్య ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీరోడ్డు లోని విన్ హాస్పిటల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభ మైన ఈ వైద్య శిబిరం సాయంత్రం 4 గంటల వరకు జరింది. ఈ వైద్య శిబిరానికి అత్యధిక సంఖ్యలో రోగులు హాజరై వైద్యులతో పరీక్షలు చేసుకుని మందులు తీసుకున్నారు. ఈ వైద్య శిబిరంలో బిపీ, షుగర్, గైనకాలజీ, అర్థోపెడిక్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌బాబు మాట్లాడుతూ తమ అసోసియేషన్ తరపున సామాజిక చేయాలని నిర్ణయించడం జరిగిందని, ఈ మేరకకు మొదటి రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ రోహిత్‌బాబు, డాక్టర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ నాయకులు మల్లికార్జునరావు, ఎత్తిరాజులుశెట్టి, శ్రీనివాసమూర్తి, రవి తదితరులు హాజరయ్యారు.

డికెపల్లిలో నూతన వీధిలైట్ల ఏర్పాటు

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి డికెపల్లిలో ఆదివారం పలుచోట్ల నూతన వీధి లైట్లను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు ఈ పనులను స్వయంగా పర్యవేక్షిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇదివరకే కుప్పం బైపాస్ రోడ్డులో నూతన విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా వీధి లైట్లు మరమ్మత్తులకు గురైతే యుద్ధప్రాతిపదికన వాటి స్థాన ంలో కొత్త లైట్లు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడానికి కలెక్టర్ సుమిత్‌కుమార్ సోమవారం ఉదయం 9.30 గంటల నుండి కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో ప్రజా ఫిర్యాదలు పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా అధికారులు అందరు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులు అందరు తప్పనిసరిగా హాజరై ప్రజల నండి వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఐరాల పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయండి

ఐరాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఐరాల మండల నాయకులు ఆదివారం విజ్ఞప్తి చేశారు. మండల ప్రజల సౌకర్యార్థం ఐరాల పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని రాయచోటిలో మండల టీడీపీ నాయకులు కలసి విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గ సమస్యలపై కూడా చర్చించినట్లు తెలిపారు. ఈమేరకు తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బంగారుపాళ్యం ఏఎంసీ వైస్ ఛైర్మన్ నరిగన్నగారి సుధాకర్,అయిరాల రంజిత్‌రెడ్డి, సాగునీటి సంఘ ఛైర్మన్‌లు కె.వాసుదేవరెడ్డి, ఆర్.లోకనాథరెడ్డి, టి.సాయిశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 12 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహణలో వున్న గోశాలకు దాత రూ. 25వేలను విరాళంగా అందించారు. కొండపై ఆలయ ప్రాంగణలో ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరంకు బెంగళూరుకు చెందిన కృష్ణవేణి నగదు నందించారు. వారికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

నీ(న్నే)టి వృధా - రేపటికి వ్యధ

చౌడేపల్లి, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మంచినీటి వృధా రేపటి తరానికి వ్యధను మిగుల్చుతుందన్న విషయాన్ని గుర్తించలేక పోతున్నారు. మండలంలోని పెద్దయల్లకుంట్ల పంచాయతీ ఊటూరులో ప్రధాన రహదారి పక్కనే వున్న మంచినీటి కొళాయి నుంచి నీరు వృధాగా పోతున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నీరు రోడ్డుపై వెళుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. దీంతో మంచినీరు వృధా అవుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కొళాయిలను మరమ్మత్తు చేయించాల్సి వుంది.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నేడు సోమవారం కుప్పం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్ ్నం 1గంట దాకా ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. సమస్యలపై ప్రజలనుంచి నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మాంసం దుకాణాల్లో కమీషనర్ ఆకస్మిక తనిఖీలు

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలోని పలు మాంసం, చికెన్, చేపల దుకాణాల్లో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీని స్వచ్ఛ కుప్పంగా మార్చే క్రమంలో మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు కమీషనర్ తెలిపారు. మాంసం దుకాణాల్లో వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించరాదని హెచ్చరించారు. ప్రజలుకూడా ఇందుకు సహకరించాలని కోరారు. అలాగే ప్రజలకు స్వచ్ఛమైన , తాజా మాంసాలనే విక్రయించాలని లేకు ంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దళిత నేతల చొరవతో భూ వివాదం పరిష్కారం

కుప్ప ం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని ఉర్ల ఓబనపల్లి పంచాయతీలో నలభై ఏళ్ల భూవివాదాన్ని దళిత నేతలు పరిష్కరిం చారు. గ్రామంలో నెలకొన ్న భూవివాదంపై దళిత నేతలు కన్నన్, మురుగేష్‌లు గ్రామ పెద్దల సమక్షంలో ఇరువర్గాల వారితో చర్చించి వారిని అంగీకరింపజేసి సమస ్యను సానుకూలంగా పరిష్కరించారు.

షాదీఖానా ఛైర్మన్‌కు మైనార్టీ నేతలచే సన్మానం

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త

స్థానిక షాదీఖానాకు నూతనఛైర్మన్‌గా ఎంపికైన సర్దార్ బాషాను, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలను మండలం లోని కంగుంది గ్రామంలో మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మునాఫ్, పంచాయతీ అధ్య క్షుడు షరీఫ్‌లు ఘనంగా సత్కరిం చారు. ఛైర్మన్‌గా సర్దార్ బాషాను నియమించడం పట్ల వారు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, మాజీ షాదీఖానా ఛైర్మన్ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైకాపా బలోపేతానికి చర్యలు

- జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

శాంతిపురం, అక్టోబర్ 12ప్రభాతవార్త

వైకాపా అధినేత వైఎస్ జగన్ ఆదేశాలతో గ్రామాల్లో వైకాపా బలోపే తానికి చర్యలు తీసుకుంటున్నట్లు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు కోదం డరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సొన్నే గానిపల్లి, ఎంకెపురంలో పంచాయతీ, అనుబంధ నూతన కమిటీలను ఎన్నుకు న్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి పార్టీ కేడర్‌ను పూర్తి సన్నద్ధంచేసేలా నూతన కమిటీలను ఎన్నుకుంటున్నట్లు తెలిపారు. నూతన కమిటీలు కార్యకర్తల సమస ్యల పరిష్కారం, పార్టీ బలోపేతానికి చొరవ చూపాలన్నారు. ఈసందర్భంగా సొన్నేగానిపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా మహేంద్రరెడ్డి, ఎంకెపురం అధ్యక్షుడిగా గజ్జల మోహన్, ఇతర కార్యవర్గాలను ఎన్నుకున్నారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కన్వీనర్ దండపాణి, రెస్కో మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, నేతలు విజయ్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, నాదమణి, అశ్వత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి చిన్నారులకు అవార్డు పండగ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త

చెన్నైలోని అమత ఆర్గనైజేషన్ నిర్వహించిన జాతీయ అబాకస్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్తులు పాల్గొనితమ సత్తా చాటారు. అవార్డుల పండగను పండిం చారు. ఆదివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. శ్రీకాళహస్తి లోని లిటిల్ మాస్టర్ అబాకస్ ఇన్స్టిట్యూట్ లో విజయం సాధించిన చిన్నారులకు అభి నందించారు. సత్కరిం చారు .ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల తరపున హాఫీజే ఖుర్ ఆన్ మహమ్మద్ అలి మాట్లాడుతూ ఈ రోజు కేవలం అవార్డుల పండగే కాదు మన పిల్లల విజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.శ్రీకాళహస్తిలో అబాకస్ శిక్షణ ఇస్తున్న సంస్థ నిర్వాహకులు ఎంతో చొరవ తీసుకొని శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులను మేధావులుగా తీర్చి దిద్దుతున్నారని వివరించారు.ఇది మన పిల్లల్లో ఉన్న జ్ఞాపక శక్తికి,కృషి పట్టుదలకు,ఎదుగుదల కు సంకేతమన్నారు.ఈ పోటీల్లో శ్రీకాళహస్తిలోని శ్రీరామనగర్‌లోని సంస్థ తరపున 30మంది పాల్గొనగా 22 మంది మొదటి స్థానం సాధించారు. వారిని ఛాంపియన్లుగా గుర్తించి సత్కరించటం శ్రీకాళహస్తి కి గర్వకారణమన్నారు. 8 మంది ద్వితీయ స్థానం సాధించారన్నారు.2018 మార్చిలో స్థాపించిన ఇన్స్టిట్యూట్ ఎన్నో విజయాలను సాధిస్తుందన్నారు. ఇప్పటి వరకు జిల్లా స్థాకిలో ంరెండు పోటీ పరీక్షల్లో, జాతీయ స్థాయిలో 5పోటీల్లో పాల్గొని విద్యార్థులు విజయం సాధించారని వివరించారు.అవార్డు పండగలో అబ్దుల్‌రహమాన్ అనే విద్యార్థి తండ్రి మహమ్మద్ ఆలీ హాజరయ్యారు.

పెద్దిరెడ్డిని కలసిన వంశీ కృష్ణారెడ్డి

సత్యవేడు, అక్టోబరు 12 ప్రభాతవార్త:

సత్యవేడు మండలం యువ నాయకుడు వంశీకృష్ణారెడ్డి ఆదివారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని తిరుపతిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సత్యవేడులో రాజకీయ పరిణామాలపై ఆయన ఆరా తీసినట్లు చెప్పుకొచ్చారు. పెద్దిరెడ్డితో వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సత్యవేడు మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా ముందుకు పోతామని తెలియజేసినట్లు వంశీ పేర్కొన్నారు.

నిబంధనలు మేరకే టీటీడీ ఉద్యోగులు క్రాకర్స్ విక్రయించాలి

బాలాజీ క్రాకర్స్ అసోసియేషన్ నేతలు

తిరుపతి హెల్త్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ప్రభుత్వ అధికారులు సూచించిన ప్రాంతాలలోనే టీటీడీ ఉద్యోగులు క్రాకర్స్ విక్రయాలు కొనసాగించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే అడ్డుకుంటామని, బాలాజీ క్రాకర్స్ అసోసియేషన్ నేతలు హెచ్చరించారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలాజీ క్రాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ లైసెన్సుల ద్వారా సక్రమమైన పద్ధతిలో అధికారులు సూచించిన ప్రాంతాలలో 2006 నుండి తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో టపాకాయలు విక్రయిస్తున్నామని తెలిపారు. అధికారుల సూచన మేరకు ఈ విక్రయాలను చేపడుతున్నామని తెలిపారు. క్రాకర్స్ విక్రయాలు కూడా 18 శాతం రాయితీతో ప్రజలకు విక్రయిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది కూడా అసోసియేషన్ ఆధ్వర్యంలోని నగరంలోని డిబిఆర్ రోడ్డు శ్రీ కన్వెన్షన్ హాల్ ఎదురుగా.. నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్.. ఆర్సి రోడ్డులోని రాస్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఓపెన్ ప్లేస్‌లో ఈ క్రాకర్స్ విక్రయాలకు ప్రభుత్వ అనుమతి ఇచ్చిందని అన్నారు. అయితే టీటీడీ ఉద్యోగులకు కొందరు టీటీడీ కో ఆపరేటివ్ సొసైటీ పేరుతో గత 30 సంవత్సరాలుగా తమ సొంత డబ్బులతో తపాకాయల విక్రయాలు చేపడుతున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల సూచించిన ప్రాంతం కాకుండా వారు వేరే ప్రాంతాలలో విక్రయాలు కొనసాగిస్తూ లాభాపేక్ష పొందుతున్నారని ఆరోపించారు. టీటీడీ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే విక్రియాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సొసైటీ ద్వారా విక్రయాలు చేపట్టేట్టుగుంటే టీటీడీ ఉద్యోగులకు నేరుగా పంపిణీ చేసుకోవాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో క్రాకర్స్ అసోసియేషన్ సభ్యులు చక్రవర్తి, మురళీకృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాసులు రెడ్డి, మురళి పాల్గొన్నారు.

రైల్వే డివిజన్ ఒక రైల్వే అనుసంధాన వ్యవస్థ

బాలాజీ రైల్వే సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్

తిరుపతి హెల్త్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రైల్వే డివిజన్ ఒక రైల్వే అను సంధాన వ్యవస్థని, వాణిజ్యం ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని బాలాజీ రైల్వే సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బాలాజీ రైల్ డివిజన్ స్థాపన ఈ ప్రాంతానికి కనెక్టివిటీ, ఆర్థిక అభివృద్ధిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రాంత భవిష్యత్ కోసం వ్యూహాత్మక చొరవను సూచిస్తుందన్నారు. ఇది మెరుగైన రవాణా మౌలిక సదుపాయాల కోసం సమిష్టి ఆకాంక్షను ప్రతిబింబిస్తుంది. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సంకల్పించినటువంటి ఈ అవగాహనా సదస్సుకు స్థానిక నాయకులు, రైలు వినియోగదారులు ప్రాంత నివాసితుల నుండి బలమైన మద్దతు లభించిందన్నారు. కొత్త రైల్వే జోన్‌లు, డివిజన్‌ల స్థాపన అనేది పరిపాలనా, రాజకీయ పరిగణనలపై ఆధారపడి ఉండే సంక్లిష్టమైన ప్రక్రియ అని అన్నారు. బాలాజీ రైల్వే డివిజన్ కోసం ఆకాంక్ష బలంగా ఉంది. తిరుపతి జిల్లాకు దీర్ఘకాలిక లక్ష్యాలు, అభివృద్ధి ప్రణాళికలను సూచిస్తుందన్నారు. మౌలిక సదుపాయాలు మరియు పర్యాటక రంగంపై దృష్టి సారించడంతో పాటు ఈ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి తీర్థయాత్ర కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నది ఆకాంక్ష. ప్రస్తుతం, తిరుపతి దక్షిణ మధ్య రైల్వే (ఎస్సిఆర్) జోన్లోని గుంతకల్ రైల్వే డివిజన్లో ఏ1 కేటగిరీ స్టేషన్ అని తెలిపారు. సంవత్సరానికి 250 కోట్ల ఆదాయంతో తిరుపతిలో రెండవ అత్యధిక ఆదాయాన్ని ఆర్జిస్తోంది.

గుంతకల్లుకు 320 కిలోమీటర్ల దూరంలో ఉంది, మరియూ నూతనంగా ఏర్పాటు కాబోతున్న జోనల్ హెడ్క్వార్టర్స్ (విశాఖపట్న కేంద్ర కార్యాలయం) తిరుపతి కి 736కి మీ దూరంలో ఉంది. తిరుపతి రైల్వే స్టేషన్ అటు ప్రపంచ నాలు మూలాల నుండి భక్తులను ఇంకా పర్యాటకులను ఆకర్షిస్తూ ఆదాయ ఆర్జన లో ముందు ఉన్నప్పటికీ ప్రాంత అభివృద్ధికి దోహదపడడం లేదన్నారు. ప్రత్యేక బాలాజీ డివిజన్‌ను ఏర్పాటు చేయడం వల్ల కార్యాచరణ, పరిపాలనా ప్రయోగనాలు వేగవంతమైన నిర్ణయం తీసుకోవడం, కేంద్రీకృత ప్రాంతీయ నిర్వహణ, తగిన పరిపాలనా భారం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రాంతీయ అభివృద్ధి ప్రభావం, స్థానిక ఆర్థిక వృద్ధి, పర్యాటక వృద్ధి, పారిశ్రామిక మద్దతు, పట్టణ విస్తరణ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి తిరుపతి గౌర వఐటి నిపుణులు, పోస్టల్ యూనియన్ నాయకులు, ఏపిఎస్ఆర్‌టిసి ట్రేడ్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ మర్చంట్ అసోసియేషన్ ప్రొఫెసర్‌లు, భారతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్ల సమాఖ్య, ప్రతినిధులు, వివిధ ప్రఖ్యాత సంస్థల నుండి ప్రముఖ వ్యక్తులు బాలాజీ డివిజన్ ఆశావహులు, పాల్గొన్నారు.

నేడు పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

చిత్తూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారన్నారు.

కల్తీ మద్యం అమ్మకాలపై వైసీపీ నిరసన కార్యక్రమం విజయవంతం చేద్దాం - మణి నాయుడు

బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబరు 12 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం పాలనలో కల్తీ మద్యం అమ్మకాలపై వైసీపీ పార్టీ అధ్యక్షుడు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సత్యవేడు ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న కల్తీ మద్యం, తయారీ, విక్రయాలను నేడు నాగలాపురం ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వద్ద వైసీపీ పార్టీ చేపట్టే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కె.మణినాయుడు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగలాపురం ఎక్సైజ్ కార్యాలయంలో కల్తీ మద్యం అమ్మకాలపై పార్టీ ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూకతోటి రాజేష్, మండలాల వైసీపీనాయకుల ఆధ్వర్యంలో కల్తీ మద్యం అరికట్టాలంటూ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రిగ, మండల వైసీపీ నాయకులతో పాటు నియోజకవర్గ స్తాయి అన్ని మండలాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇంటర్ పరీక్షల ఫీజు గుడువు పొడిగింపు

తిరుపతి విద్య, అక్టోబర్ 12 ప్రభాత వార్త:

ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించాల్సిన గుడువును ఇంటర్ విద్యామండలి ఈనెల 22 వరకు పొడిగించింది.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేసింది.జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలకు ఆర్ ఐ ఓ ఒక ప్రకటనలో సమాచారం అందించారు.అలాగే రూ. 1000ల అపరాధరుసుముతో ఈనెల 30వ తేదీవరకు విద్యార్థులు చెల్లించేందుకు అవకాశం ఉందని తెలిపారు.ఈ విషయాన్ని విద్యార్థులు గమనించి సంబంధించిన గడువులోపు పరీక్షల ఫీజును చెల్లించాలని ఆయన తెలిపారు.

నిత్యాన్న పథకానికి విరాళం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న పథకంలో రోజూ సుమారు పదివేల మంది భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నారు.అంతేకాక ఇక్కడ భోజనాలను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలోని రోగుల అటెండర్లకు భోజనం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ పథకానికి భక్తులు నుంచి విరాళాల వరద వచ్చి పడుతుంది.ఈ నేపథ్యంలో గుంటూరుకు చెందిన డాక్టర్ ఎస్ నాగేశ్వరమ్మ దంపతులు రూ.51వేలను అందించారు.వారికి వెంటనే ఎఇఒ మోహన్ స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనంతో పాటు వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

వైకాపా ఓ మంచి నాయకుణ్ణి పోగొట్టుకుంది: ఉన్నం వాసుదేవనాయుడు

తొట్టంబేడు,అక్టోబర్ 12 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలం ఓ సుశిక్షితుడైన వైకాపా కార్యకర్తను పొగొట్టుకుందని ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు అన్నా రు. ఆదివారం మండలం లోని చోడవరం గ్రామానికి చెందిన రోమ్మాల విజయ భాస్కర్ రెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఉన్నం వాసుదేవనాయుడు వారి ఇంటికి వెళ్ళి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ ప్రాంతాల్లో పార్టీకి పట్టుకొమ్మగా ఉంటున్న విజయభాస్కర్‌రెడ్డి మృతి తీరని లోటు అన్నారు.ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కోగిల సుబ్రమణ్యం సర్పంచ్‌ల సంఘాధ్యక్షుడు నాగోలు వెంకటరమణారెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

పేట బ్రదర్స్‌చే దుస్తుల పంపిణి

తొట్టంబేడు,అక్టోబర్ 12 ప్రభాతవార్త

తొట్టంబేడు మండలం పొయ్య గిరిజన కాలనీలోని 53 మంది గిరిజన పిల్లలకు జనసేన సారధ్యంలో పేట బ్రదర్స్ దుస్తులను అందించి ఆదుకున్నారు.ఆదివారం గిరిజనుల పిల్లలకు దుస్తులు ఇచ్చి ఆదుకున్నారు.గతంలో ఇక్కడ పర్యటించినపుడు ఆ కాలనీ వాసులు తమబాధలను విన్నవించుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించటంలో పేట బ్రదర్స్ స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు.ఆయన అధికారులకు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.అయితే జనసేన నాయకులు ప్రభుత్వ అదికారుల సహాయ సహకారాలను గురించి పక్కన పెట్టి తామేమి చేయగలమో ఆ పనులను చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పిల్లలకు వస్త్రాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, మణి, డాక్టర్ నక్క ప్రసాద్, ఆరీఫ్, మహేష్, ప్రదీప్‌కుమార్, నవీణ్,మహేష్, దినేష్, కల్లిపూడి వెంకటేష్, రమేష్‌బాబు, ముని చంద్ర,రాజా,గణేష్, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధే లక్ష్యంగా సుధీర్‌రెడ్డి కృషి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పనే ప్రదాన లక్ష్యంగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పని చేస్తున్నారని ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ వివరించారు.ఆదివారం అద్విక ఎంటర్ ప్రైజెస్ వారి సారధ్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు.అ సమావేశం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా బృందమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరుద్యోగులనుద్దేశించి మట్లాడుతూ మీ కోసం మీకు ఉపాధి కోసం యువ నాయకుడు సుధీర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ఏ నిరుపేద వారైనా ఇంటిలో పని లేకుండా ఉండకూడదనే లక్ష్యంలో కంపెనీలతో మాట్లాడి జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారన్నారు.ఇక్కడ ఎంపిక చేసిన వారికి బృందమ్మ నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమాల్లో ఆమెతో పాటు పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్,పేట బాలాజి,రావిళ్ళ మునిరాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

నీటి నాణ్యత పట్ల గ్రామీణ ప్రజల్లో అవగాహన

కేవీబీ పురం, అక్టోబరు 12 ప్రభాతవార్త:

మండలంలోని బైరాజుల కండ్రిగ పవనవారి కండ్రిగ గ్రామాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల ఆధ్వర్యంలో నీటి నమూనా పరీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన తాగునీరు అందించడం మా మొదటి కర్తవ్యమని నీటి నాణ్యతలో మార్పులు గమనించిన వెంటనే శుద్ధి చర్యలు చేపట్టి ప్రతి గ్రామానికి నాణ్యమైన నీరు అందించడమే లక్ష్యంగా పని చేస్తామని అధికారులు తెలిపారు. ప్రతి గ్రామానికి నెలకు కనీసం ఒకసారి నీటి పరీక్ష తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పలు గ్రామాల ప్రజలు కూడా నీటి నమూనాలు స్వయంగా సమర్పించి పరీక్షించేందుకు ముందుకొస్తుండడం గమనార్హం. నీటి నాణ్యత పట్ల గ్రామీణ ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల ఆరోగ్యం రక్షణలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల నీటి ట్యాంకులు, పైపులు శుభ్రపరిచే పనులు కూడా ప్రారంభమయ్యాయి.

శ్రీ పల్లికొండేశ్వర స్వామి పాలకమండలి సభ్యురాలిగా కరపారెడ్డి కవిత

కేవీబీ పురం, అక్టోబరు 12 ప్రభాతవార్త:

కేవీబీ పురం మండలానికి చెందిన మాజీ ఎంపీపీ కరపారెడ్డి జనార్ధన్‌రెడ్డి కోడలు కవితకు సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థాన ఆలయ పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం తాను కృషి చేస్తానన్నారు. ఆలయ సేవలో భాగం కావడం తమ కుటుంబానికి గౌరవంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. ఈ 10వ రావడానికి సహకరించిన ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మన వార్డు పరిశుభ్రత మనందరి బాధ్యత

పుత్తూరు రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపాలిటీ 19వ వార్డులో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ స్ఫూర్తితో 19వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఎం.కృష్ణకుమార్ ఆధ్వర్యంలో మన వార్డు పరిశుభ్రత-మనందరి బాధ్యత అనే ప్రోగ్రాం జరిగింది. ఈ కార్యక్రమంలో 19వ వార్డు యువత, మహిళలు పాల్గొని ఆర్టీసీ కాలనీలో రోడ్లకు ఇరువైపులా శుభ్రపరచారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా తనే స్వయంగా పాల్గొని కార్యక్రమం నిర్వహిస్తురని, వారి స్ఫూర్తిగా తీసుకుని మేము కూడా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో యువత, మహిళలు పాల్గొన్నారు.

పుత్తూరు రూరల్‌లో సూపర్ జీఎస్టీ-సూపర్ సక్సెస్ కార్యక్రమం

పుత్తూరు రూరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త:

పుత్తూరు రూరల్ తొరూరు పంచాయతీలో సూపర్ జీఎస్టీ-సూపర్ సక్సెస్ ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజిమాధవయ్య సూచనల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రచార కార్యక్రమానికి పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ, సెక్రటరీ చిన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు మునీంద్ర, అశోక్, గజేంద్ర, చంద్ర, కూటమి నాయకులు పాల్గొని గ్రామస్తులతో నేరుగా ప్రచారం చేసి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ జీఎస్టీలు తగ్గిన విధానం, వస్తువులపై తగ్గిన పన్ను భారం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి కరపత్రాలను పంపిణీ చేశారు.

వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం

విజయపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త:

మండలంలోని బూచివానత్తంలో శ్రీ వరసిద్ధి వినాయకస్వామి, అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో మూడు రోజుల పాటు కుంభాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో వేదపారాయణం, లలితాసహస్రనామ పారాయణం, సహస్రనామ పూజ, మహా పూర్ణాహుతి, స్వామివారి మహా కుంభాభిషేకం, నాడీసంధానం, కలశ ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసం, అలంకరణ, అర్చన, హారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి పురవీధుల్లో వరసిద్ధి వినాయకున్ని, అభయ ఆంజనేయ స్వామివార్లను ఊరేగించారు. పురాణం దుర్గాప్రసాద్‌శర్మ, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్లే అండ్ లెర్న్ ఈవెంట్‌తో ప్రేమ పంచిన ప్రేరణ హెల్పింగ్ సొసైటీ

తిరుపతి విద్య, అక్టోబర్ 12 ప్రభాత వార్త:

సేవే మానవధర్మం అనే ధ్యేయంతో ముందుకు సాగుతున్న ప్రేరణ హెల్పింగ్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతికి సమీపంలోని ఆర్.ఏ.ఎస్.ఎస్ కరకంబాడి బ్రాంచ్‌లో ప్లే అండ్ లెర్న్ ఈవెంట్ ఉత్సాహ భరితంగా నిర్వహించబడింది. మెంటల్లీ చాలెంజ్డ్ పిల్లల కోసం ఆ సంస్థ సిబ్బంది తెలపిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ సారి వారికి ప్లే అండ్ లెర్న్ మెటీరియల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలు చూపిన ఆనందం హాజరైన ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకుంది. ఈ కార్యక్రమంలో ప్రేరణ హెల్పింగ్ సొసైటీ కోశాధికారి శ్రీ తరుణ్ మాట్లాడుతూ మేము రాస్ కరకం బాడి హోమ్ పిల్లలకు గత 13 ఏళ్లుగా సేవలందిస్తూ ఉన్నాము అని, అనేక అవుటింగ్స్, ఇంటర్నల్ ఈవెంట్స్ నిర్వహించాము.ఈసారి వారికి ప్లే అండ్ లెర్న్ మెటీరియల్ అందించడం హృదయాన్ని హత్తుకునే క్షణం అని అన్నారు.ఈ ప్రయాణంలో మాకు అండగా ఉన్న ప్రతి దాతకు,ప్రతి వాలంటీర్ కు మనఃపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.సామాజిక బాధ్యతగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు,వాలంటీర్లు, దాతలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జర్నలిస్టు శివమూర్తికి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

తిరుపతి హెల్త్, అక్టోబర్ 12, ప్రభాతవార్త

సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు శివ మూర్తిను లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డుతో ఘనంగా సన్మానిం చారు. ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో భారతీయ సాంస్కృతిక ఉత్సవం 2025లో భాగంగా జరిగిన వే ఫౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలను ఫౌండర్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జర్నలిజంతో పాటు ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు సీనియర్ పాత్రికేయులు శివ మూర్తి ని మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివమూర్తి మాట్లాడుతూ వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య సేవలను కొనియాడారు. సమాజసేవకులను గుర్తించి ఉత్తమ పురస్కారాలు అందజేయడంతో వారు మరింత ఉత్సాహంగా ముందుకు వెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ విజయ్ కుమార్, నల్ల రాధాకృష్ణ, ఎంపీ ప్రసాద్, లింగుట్ల రమేష్ నాథ్, రాష్ట్రంలోని ప్రముఖులు, జర్నలిస్టుల, స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

నిరుద్యోగ సమస్య నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

వెంకటగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త: నిరుద్యోగ సమస్య నిర్మూలనకే సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు ప్రతి సంవత్సరం డీఎస్సీని వేస్తున్నట్లు ప్రకటించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. నూతనంగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులను వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో సత్కరించారు. 2026 సంవత్సరం జనవరి నెలలో కూడా డీఎస్సీని ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం నాశనం చేసింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుద్యోగ సమస్య లేకుండా చేసేందుకు ఉద్యోగాలు ఇస్తున్నట్లు తెలిపారు. పేదల ఆనందంగా ఉండేందుకు అందరికీ ఉద్యోగాలు ఇస్తున్నట్లు చెప్పారు. నూతనంగా ఎంపికైన టీచర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రమోళి రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, ఎంఈఓ బాబయ్య, కొండయ్య, ప్రదీప్ కుమార్, జగదీష్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలపై దాడులు

వాకాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త: వాకాడు మండలం కొండాపురం పంచాయతీ పరిధిలోని వడ్డీ పాలెం శివారులో ఆదివారం కోడి పందాల మీద దాడులు జరిపి నలుగురు వ్యక్తులను ఎస్సై నాగబాబు బృందం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై నాగబాబు విలేకరులతో మాట్లాడుతూ సమాచారం మేరకు కోడి పందేలు ఆడుతున్న నాలుగు వ్యక్తులను అదుపులోకి తీసుకోగ, మూడు కోళ్లు, 1250 రూపాయలు ఆగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామ న్నారు. దాడుల్లో ఎస్సై నాగబాబుతో పాటు కానిస్టేబుల్ రమణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముత్యాలమ్మ ఆలయ చైర్మన్‌గా దశరథరామిరెడ్డి

చిల్లకూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంకి సంబంధించి పాలకమండలి చైర్మన్ మరియు కమిటీ సభ్యులను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఆలయ ఈవో నవీన్ కుమార్, ఆలయ చైర్మన్‌గా చిల్లకూరు దశరథ రామిరెడ్డి మరియు కమిటీ సభ్యులు మేకల కమల, అన్న మునిశేఖర్, తుపిలి పద్మ, అలిమెలి సుబ్రహ్మణ్యం, ఓబయి ఉమామహేశ్వరి, సారంగ రమేష్, వెళ్లికొండ సుబ్రహ్మణ్యం, దువ్వూరు అనిత, పొక్కాల శ్రీలక్ష్మిల చేత ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆలయ మర్యాదలతో వేద పండితులు ఘనంగా పూల మాలలు శాలుమాలతో సన్మానించిన అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చైర్మన్ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ప్రముఖ పారిశ్రామికవేత్తలు కొండేపాటి గంగా ప్రసాద్, తానంకి నానాజీ సకారంతో ముత్యాలమ్మ అమ్మవారి సేవ చేసుకునేందుకు వారి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మరియు కమిటీ సభ్యుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కార్యదర్శి లేక...గాడి తప్పుతున్న పాలన

తిరుపతిరూరల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం తనపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి లేక పంచాయతీ పాలన గాడి తప్పింది. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో వున్న పంచాయతీకి కార్యదర్శి లేక పాలన కుంటు పడుతున్నదని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ కార్య దర్శిగా విధులు నిర్వర్తిస్తున్న సాయిశ్రీ సెలవుపై వెళ్ళడంతో ఇన్‌చార్జి కార్యదర్శి బాధ్యతలను డిప్యూటీ ఎంపిడిఓకు అప్పగించారు. డిప్యూటీ ఎంపిడిఓగా దయాసాగర్ తిరుపతిరూరల్ ఇన్‌చార్జి ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అలాగే గాంధీపురం ఇన్‌చార్జి కార్యదర్శిగా కూడా విధులు నిర్వహిస్తున్నారు. డిప్యూటీ ఎంపిడిఓకు పనిభారం వల్ల ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు నిర్వర్తించలేకపోతున్నారనే చెప్ప వచ్చు. తనపల్లి గ్రామ పంచాయతీకి కార్యదర్శి లేనందున పాలన అస్తవ్యస్తంగా తయారుకావడంతో పాటు అభివృద్ధికి ఖర్చు చేసిన బిల్లులు కూడా పాస్ కాక కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. తనపల్లి గ్రామ పంచాయతీకి కార్యదర్శి లేనందున జనన, మరణ సర్టిఫికేట్స్ మంజూరు కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీలో నెలకున్న సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకుందామంటే కార్యదర్శి లేకుంటే సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శి లేనందున అభివృద్ధి పనుల ఊసే లేదంటున్నారు. తనపల్లిపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని గ్రామ ప్రజలు జిల్లా పంచాయతీ అధికారి దృష్టి తీసుకెళ్ళాలనే చర్చించుకొంటున్నారు. జిల్లా పంచాయతీ అధికారి స్పందించి తనపల్లి గ్రామ పంచాయతీ పాలన, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

అయ్యా స్వామి... రోడ్ల దుస్థితి చూడండి!

సత్యవేడు, అక్టోబరు 12 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ...రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్యవేడు నియోజకవర్గంలో ప్రభాస్ సినిమాల్లో లాగా వాడు పోతే...వీడు....విడిపోతే వాడు... ఆధిపత్య పోరు... ఈ పరిణామాల్లో ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. ముఖ్యంగా భారీ వాహనాల తాకిడికి రహదారులు నోర్లు తెరిచి బావులను తలపించే విధంగా తయారైంది. ఈ కారణంగా రాకపోకలు సాగించడం వాహన దారులకు, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. సత్యవేడు మండలంలో రోడ్ల భవనాల శాఖ అధికారులు కనిపించడమే కరువైంది. ఇలాంటి పరిస్థితుల్లో రోడ్ల పర్యవేక్షణ ఎలా ఉంటుందో అవగతం చేసుకోవాలి. ప్రధానంగా సత్యవేడు-ఊత్తుకోట రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. టిప్పర్ లారీలు తాకిడి, తమిళనాడు నుంచి వాహనాల రాకపోకలు పెరిగిపోవడం అసలే అధ్వానం ఉన్న రోడ్లు, వాటి మీద భారీ వాహనాల తాకిడి బావులను తలపించే విధంగా ఈ రోడ్డు దుస్థితికి చేరింది. పేరడం, మదనంబేడు, ముఖ్యంగా వీఆర్ కండ్రిగ మాధిగవాడ సమీపంలో అయితే రోడ్డు ప్రమాద భరితంగా మారింది. ఈ రోడ్ల మీద నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ద్విచక్రవాహన చోదకులు ఆ గుంతల్లో రాత్రుల్లో పడి గాయాలకు గురవుతున్నారు. మండల ఆర్‌అండ్‌బీ శాఖ పోస్టు ప్రస్తుతం ఇన్‌చార్జితో సాగుతోంది. ప్రస్తుతం ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారికి ఏకంగా మూడు మండలాలు ఇచ్చారు అంటే ఆ శాఖ పనితీరు ఎలా ఉంటుందో అవగతం చేసుకోవాలి. సార్ రోడ్లు అధ్వానంగా ఉంది కాస్త మరమ్మతులు చేయండి అని ఎవరైనా అడిగితే నిధులు లేవు మమ్మల్ని ఏమీ అడగవద్దు...సాంక్షన్ అయిన పనులు మాత్రమే చేస్తాం....ఆ పనులు చేయడం కూడా మాకు కష్టమే అంటూ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు చెప్పుకొస్తుండడం ఆలోచించాల్సిన అంశం. మా కుర్చీ మా పదవి మా ఆధిపత్యం అంటూ కొందరు నేనే అంతా ప్రతి సమస్యకు వినతులు ఇస్తున్న అంత వరకే నా బాధ్యత అంటూ మరి కొందరు ఉండిపోతున్నారు. ఇక ఇన్‌చార్జి మంత్రి విషయానికొస్తే నియోజకవర్గ స్థాయిలో ఒక్క సమీక్ష సమావేశం కూడా ఇంత వరకు ఏర్పాటు చేయకపోవడం మూలంగా ఎక్కడి సమస్యలు అక్కడే వినతులు ప్రభుత్వ కార్యాలయం వరకే పరిమితం అవుతున్నాయి. చూద్దాం...ఇకనైనా అధికారుల్లో చలనం ఏ మేరకు వస్తుందో చూడాలి మరి...!

ఒకే వ్యక్తి ఫోటో...పలు పనుల్లో దర్శనం

-స్థానికేతరులకు ఉపాధి బిల్లులు-అంబాకం పంచాయతీలు ఇది సంగతి

సత్యవేడు, అక్టోబరు 12 ప్రభాతవార్త: పేదరిక నిర్మూలన, సహజ వనరుల రక్షనే ప్రధాన ధ్యేయంగా ఉపాధిహామీ పథకం ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది తమ చేతి వాటాన్ని ప్రదర్శించి అందిన కాడికి దండుకుంటున్నారు. ఆ వరుసలో ముందుంది సత్యవేడు మండలం అంబాకం పంచాయతీ. ఇక్కడ కూలీల మస్టర్‌లలో చేతివాటం చూపి నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆధారాలు వెలుగు చూశాయి. ఈ తంతు వ్యవహారం ఆన్‌లైన్ సాక్షిగా రుజువు చూపుతోంది. పథకంలో సామాజిక తనిఖీలు కేవలం కంటి తుడుపు చర్య గాను లక్షల్లో నిధులు కాజేసిన వారికి వేళలో జరిమానాలు విధించడం పరిపాటిగా మారింది. జిల్లా స్థాయి ప్రాజెక్టు అధికారి అండదండలు ఉంటే చాలు అన్ని సర్దుకుపోతాయంటూ మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు రెచ్చిపోతున్న పరిస్థితి.

మస్టర్‌లలో ఫోటోలు ఒకరివి... పేర్లు మరొకరివి :

సత్యవేడు మండలం అంబాకం పంచాయతీలో ఉపాధిహామీపథకం ఆన్‌లైన్ మస్టర్లను పరిశీలిస్తే మస్టర్ ఐడీలు 9081,9087, 9086, 2917, 2916, 2914, 2915, 9380, 9381 మస్టర్‌లలో హాజరు పట్టికలో పేర్లలో ఉన్న వారు ఫోటోలో లేకపోవడం హాస్యాస్పదంగా ఉంది. ఫోటోలో ఉన్న వాళ్లేమో పేరడం గ్రామానికి చెందిన వారు కాగా మస్టర్ హాజరులో ఉన్న వారి పేర్లు సీతారాంపేటకు చెందిన వారు కావడం మాయాజాలం గానే ఉంది. ఇలాంటి మస్టర్లను టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవోలు పట్టించుకోకవడానికి గల కారణాన్ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మస్టర్లు మండలం మొత్తంలో అనేకం ఆన్‌లైన్ దర్శనమిస్తుంది. సత్యవేడు మండలం అంబాకం పంచాయతీకి చెందిన జాతీయ ఉపాధిహామీ పథకం ఆన్‌లైన్ మస్టర్‌లో ఉన్న మస్టర్ సంఖ్య 9374లో పని ప్రారంభపు ఫోటోలో గౌరీ, చెంచయ్య, సుబ్బయ్య, లక్ష్మి, చిత్రలను వారితో కూడిన ఫోటోను అప్‌లోడ్ చేశారు. అదే మస్టర్‌కు పని ముగింపుకు అప్‌లోడ్ చేసిన ఫోటోలో కల్యాణమ్మ, నాగమ్మ, బేబీ, విజయ, చెంచమ్మలతో కూడిన ఫోటోలు దర్శనమిస్తూ ఉపాధిహామీ పథకంలో పర్యవేక్షణ లేదన్న వాస్తవాన్ని ఆన్‌లైన్ సాక్షిగా ప్రదర్శనలో ఉంచారు. మండలంలో ఇలాంటి మస్టర్లు కోకోలలుగా ఉపాధిహామీ పథకంలో ప్రతి పంచాయతీలోను దర్శనమిస్తుంది. సత్యవేడు మండలం అంబాకం పంచాయతీకి చెందిన ఉపాధి హామీ పథకం ఆన్‌లైన్ మస్టర్‌లలో మస్టర్ సంఖ్య 9375, 9376, 9377లలో జనార్ధన్, సుబ్బయ్య ఫోటోలు ఒకే రోజు మూడు మస్టర్‌లలోను వేరు వేరు పేర్లకు బదులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఫోటోలు అప్‌లోడ్ చేయబడింది. ఇది చూసిన స్థానికులు ఉపాధిహామీ పథకంలో సామాజిక తనిఖీలు, ఉన్నతాధికారులు కండ్లు మూసుకుని ఉన్నారా...అంటూ వాపోతున్నారు. అంబాకం పంచాయతీలో జాబ్‌కార్డు నెం.10003 గంగాధరం, జాబ్‌కార్డు నెం.10020 సుశీల, జాబ్‌కార్డు నెం.10046 శాంతి, సుకన్యలు గత సంవత్సరం రోజులుగా ఆయా కారణాల వల్ల గ్రామంలో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లిపోయారు. వీరి పేరట గత సంవత్సర కాలంలో ప్రతి రోజు మస్టర్ హాజరు నమోదు చేశారు. లక్షల రూపాయల ఉపాధిహామీ నిధి పక్కదారి పట్టింది అనడానికి రుజువులుగా నిలుస్తున్నాయి.

గుర్తు తెలియని వ్యక్తి మృతి!

పెళ్లకూరు అక్టోబర్ 12 ప్రభాతవార్త: పెళ్లకూరు మండలంలోని అక్కగారి పేట వద్ద 71 వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రమాదానికి గురై శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతుండగా ఆదివారం నాడు ఒక వ్యక్తి మృతి చెందాడు. ఇంకొక వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తిని బిక్షగాడుగా అనుమానిస్తున్నారు. అతని గురించి ఎలాంటి వివరాలు ఇంకా తెలియలేదు.

రోడ్డు ప్రమాదంలో అపాచీ ఉద్యోగి దుర్మరణం!

సూళ్లూరుపేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త: సూళ్లూరుపేట సమీపంలోని జాతీయ రహదారిపై డంపింగ్ యార్డు వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.ప్రసన్నకుమార్ (37) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఇతను అపాచీలో పనిచేస్తున్నాడు. సూళ్లూరుపేటకు వచ్చి తిరిగి స్కూటీపై కాదలూరు గ్రామానికి వెళుతుండగా డంపింగ్ యార్డులో లోడు చేసుకొని జాతీయ రహదారిపైకి వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ప్రసన్నకుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి స్వస్థలం వరదయ్యపాలెం మండలం రాచర్ల గ్రామం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

వాకాడు, అక్టోబర్ 12 ప్రభాతవార్త: శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పన కోసం కృషి చేస్తూ, అమ్మవారికి సేవ చేసే భాగ్యం దొరికిందని దువ్వూరు అనితరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయంలోని గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. శాసనసభ్యులు సునీల్ కుమార్‌కి, చైర్మన్ దశరథరామ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం వాకాడు మండలం కల్లూరు, కొత్తపాలెం, మండల ప్రజలు అనితరెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకుడు తన భర్త జనార్దన్‌రెడ్డి సహకారంతో ముత్యాలమ్మ ఆలయానికి మెరుగైన వసతులు కల్పన కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా అమ్మవారికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేకమైన వసతులు సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ఆమెకు అభినందనలు తెలిపారు.

శ్రమ జీవుల సంక్షేమం కోసమే బిజేఎంఎస్

గూడూరు, అక్టోబర్ 12 ప్రభాతవార్త: శ్రమ జీవుల సంక్షేమం కోసమే బిజేఎంఎస్ కృషి చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులకు సక్రమంగా అందేలా అండగా ఉంటామని భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంతి ప్రకాష్ జాతవ్, జాతీయ ఉపాధ్యక్షులు దేవకుమార్ శర్మ, రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ లు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ స్థానిక నాయకులు, వివిధ రంగాల కార్మికులు భారీ గజమాలతో ఇరువురిని సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో భారతీయ జనతా మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులు శాంతి ప్రకాష్ జాతవ్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 15 జిల్లాలకు బిజేఎంఎస్ నూతన అధ్యక్షులతో పాటు కమిటీలను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక ప్రాంతాలకు చెందిన బిజేఎంఎస్ నేతలు, కార్మికులు పాల్గొన్నారు.

ముగసిన రాష్ట్ర స్థాయి గోల్ షాట్ బాల్ పోటీలు

తిరుపతి క్రీడ, అక్టోబర్ 12 ప్రభాతవార్త: నేరబైలు గ్రామంలో జారిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఎండులో బాలుర విభాగం నుండి మొదటి స్థానంలో విశాఖపట్నం, రెండవ స్థానంలో అనంతపురం, ముదవ స్థానంలో చిత్తూరు, బాలికల విభాగంలో అనంతపురం, రెండవ స్థానం కడప ముదవ స్థానం చిత్తూరు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘునందన్ మండల టీడీపీ కన్వినర్, చలపతి టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనరల్ సెక్రటరీ రాజేంద్రనాథ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం. మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా కార్యదర్శి వి.మురళి, అనంతపురం జిల్లా కార్యదర్శి ప్రసన్నకుమార్, కడప జిల్లా కార్యదర్శి తేజ వర్ధన్, రాష్ట్ర టోర్నమెంట్ డైరెక్టర్ ఎస్.నందిని, చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ కమిటీ రమణ, దేవి, వివిధ జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు, ప్రశంస పాత్రలు అందజేసారు.

నాలుగోసారి మినీస్టిరియల్ సంఘ...

ప్రధాన కార్యదర్శిగా చెంచురత్నం

ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట : నూతన కార్యవర్గం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ శాఖలో పని చేస్తున్న చెంచురత్నం యాదవ్ నాలుగోసారి ఉమ్మడి చిత్తూరుజిల్లా లో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేటషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.ఆదివారం ఎన్నికలు జరుపగా అధ్యక్షులుగా శశిధర్ ఎన్నికయ్యారు. పంచాయతీరాజ్ మినీస్టిరియల్ అసోసియేషన్ కార్యదర్శిగా నాలుగోసారి ఎన్నికైన ప్రధాన కార్యదర్శి చెంచురత్నం యాదవ్ ప్రభుత్వం తరఫున ఉద్యోగులకు రావాల్సిన సదుపాయాలే కాకుండా మానవతా థృక్పథంతో ఆదుకొనుటకు ముందు వరుసలో ఉన్నారు. శ్రీకాళహస్తి ఎపి ఎన్‌జిఓ యూనియన్ అధ్యక్షుడుగా పదవులను నిర్వహించారు. యూనియన్ నాయకుడుగా ఆయన సమర్థవంతంగా పని చేసారు. శ్రీకాళహస్తి ఎపిఎన్‌జివో అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉంటూ ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించటమే కాకకుండా రాష్ట్ర యూనియన్ నాయకుల పిలుపు మేరకు అందోళనలు చేపట్టడంలో విజయవంతమైంది. ఇక సుమారు పది సంవత్సరాలుగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉంటూ ఎన్నో సేవలు అందించారు. ఏ ఉద్యోగికి అయినా కష్టం వచ్చిందంటే నేనున్నానని ఆదుకునే చెంచురత్నం యాదవ్‌కు నాలుగోసారి ప్రధాన కార్యదర్శి ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.శ్రీకాళహస్తికి చెందిన చెంచురత్నం యాదవ్‌కు శ్రీకాళహస్తిలోని పలు సంఘాలకు చెందిన నాయకులు అభినందనలు తెలిపారు. సత్కరించారు.

నూతన కార్యవర్గం:

ఉమ్మడి చిత్తూరుజిల్లా అధ్యక్షుడుగా శశిధర్, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్‌గా లక్ష్మీపతి యాదవ్, గిరిధర్‌రెడ్డి,చక్రపాణి, త్రివిక్రమరావు, ఉపాధ్యక్షులుగా పి.మూర్తి,వాణి,లోకేష్, కుమార్, సంయుక్త కార్యదర్శిగా ఆలీ,లక్ష్మీనారాయణలు ఎన్నుకున్నారు.

గణనాధుని సేవలో జూనియర్ ఎన్టీర్ సతీమణి

కాణిపాకం, అక్టోబర్ 12 ప్రభాతవార్త: ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ సతీమణి నందమూరి ప్రణిత ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. సినీనటుడు నార్నె నితిన్ వారి కుటుంబసభ్యులతో కలసి ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోదండ రాములవారికి పవిత్ర ప్రతిష్ట

చంద్రగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త: కోదండ రాములవారికి ఆలయ అర్చకులు ఆదివారం పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. చంద్రగిరిలోని టిటిడి అనుబంధ శ్రీకోదండ రామస్వామి వారి ఆలయంలో ఏడాది పొడవునా స్వామి వారికి నిర్వహించే పూజలు, ఉత్సవాలలో తెలిసి తెలియక ఏవైనా దోషాలు చోటుచేసుకున్నట్లయితే వాటి నిష్ర్కృతికి ఆగమశాస్త్రానుసారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు చతుష్టార్చన, పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. తదుపరి శ్రీసీతారామ లక్ష్మణ స్వామి వార్ల ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం యాగశాలలో వైధిక కార్యక్రమాలను నిర్వహించి, పవిత్ర ప్రతిష్ట గావించారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు పవిత్ర హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునిహరిబాబు, భక్తులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా ప్రజల ఆదరణ మరచిపోలేను

-బదిలీ అయిన జెసి శుభంబన్సాల్

తిరుమల,అక్టోబర్ 12ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి జిల్లా ప్రజల ఆదరాభిమానాలను మరచిపోలేనని, తిరుపతిలో పనిచేయడమే ఒక భాగ్యమని జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సాల్ తెలిపారు. ఆయన బదిలీ అయి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా వెళ్ళడంతో ఆదివారం ఉదయం తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉత్తరాఖండ్ ప్రభుత్వ కార్యదర్శిచే నివారణ పూజలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 12 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలను ఉత్తరాఖండ్ ప్రభుత్వ కార్యదర్శి ఆనంద్‌బర్ధన్,రాష్ట్ర జీఏడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్‌లు జరుపుకున్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది.ఇటు ఉమ్మడి రాష్ట్రం నుంచే కాకుండా పొరుగున ఉన్న కర్నాటక, తమిళనాడుల నుంచి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో విఐపిలు కకూడా హాజరయ్యారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఎఇఓ మోహన్,ఎపిఆర్ఓ రవిలు వేదపండితులచే స్వాగతం చెప్పారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకతేదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరగా వారికి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ప్రత్యేక టిక్కెట్లుతో పూజలు జరిపించారు. పూజల అనంతరం స్వామి అమనమవార్ల అంతరాలయం తరువాత మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఏర్పాట్లును ఆలయ ఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

శాశ్వత పందిరి ఏర్పాటు...

రైతులకు ఆర్థికంగా తోడ్పాటు

- సేంద్రీయ విధానంలో కూరగాయల సాగు.. చక్కటి ధరలు !!

కుప్పం, అక్టోబర్ 12 ప్రభాతవార్త : సిఎం చంద్ర